

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కూటమి ప్రభుత్వానికి అధికారం మూడేళ్లే
### మాజీ మంత్రి కాకాని



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** జమిలి ఎన్నికల్లో భాగంగా ఏపిలో 2027లో ఎన్నికలు వస్తాయని కూటమి ప్రభుత్వం ఉండేది మూడేళ్లే అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం నెల్లూరు వైఎస్ఆర్‌సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అండ్ కో ధనార్జనే లక్ష్యంగా మద్యం పాలసీ తీసుకువచ్చారని ఆయన ఎద్దేవ చేశారు. అబద్ధం నిజమని నమ్మించే దాంట్లో చంద్రబాబును మించిన వాళ్లు ఎవరూ లేరని ఆయన అన్నారు. గత వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి మద్యం పాలసీని ప్రభుత్వం చేపట్టి షాపుల నియంత్రణ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా వ్యవహరిస్తే ఇప్పటి చంద్రబాబు ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసి ప్రజాధనాన్ని ఎలా దోచుకోవాలో ఆలోచిస్తుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి నాయకులు కమిషనల్లో విచ్చలవిడిగా అధిక ధరలకు మద్యం అమ్మే పరిస్థితి వస్తుందని ఆయన చెప్పారు. ఇకనైనా చంద్రబాబు దోచుకో దాచుకో అనే విధానానికి స్వస్తి చెప్పి ప్రజలకు ఉపయోగపడేలా పరిపాలన సాగించాలని ఆయన హితవు పలికారు. తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకి గండి పడే పరిస్థితి నెలకొందన్నారు. ఇలాంటి వ్యవహారాలు ఈ ప్రభుత్వం మానుకోకపోతే వైసిపి నాయకులు ప్రజలు తిరగబడి మద్యం విధానాలపై ఆందోళన జరిగే రోజు త్వరలోనే ఉందని అన్నారు.

## తుఫాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే



**కందుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కందుకూరు నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. కందుకూరు నియోజకవర్గ ప్రజలందరూ తుఫాన్ తీవ్రత పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, తుఫాన్ సమయంలో తీవ్రమైన గాలులు వీచే అవకాశం, పిడుగులు పడే ప్రమాదం ఉంది కాబట్టి పశువుల కాపరులు, రైతులు, ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, వర్షం పూర్తిగా తగ్గేవరకు పిల్లలు, వృద్ధులు, ఇల్లు విడిచి బయటకు రావద్దన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.

## వరదల సమయంలో ప్రజలకు అండగా నిలుస్తాం



**వెంకటాచలం అక్టోబర్ 15 ప్రభాతవార్త** వరదల సమయంలో ప్రజలకు అండగా నిలువాలని రాష్ట్ర వైయస్ఆర్‌సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు అండగా ఉండాలని మాజీ మంత్రి జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి వైసిపి నాయకులకు సూచించారు. మండల పరిదిలోని వెంకటాచలంలో జగన్న కాలనీని మంగళవారం కాకాణి గోవర్ధన్‌రెడ్డి పర్యటించారు. నూతనంగా ఇళ్ల నిర్మిం చుకున్న లబ్దిదారుల కుటుంబాలతో మాట్లడి క్షేమ సమచారం అడగి తెలుచుకున్నారు. వరదల సమయంలో వలసలు వెళ్లకుండా పిల్లలు వృద్దులతో తాము నిర్మించుకున్న ఇళ్లలో క్షేమంగా ఉన్నామని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ప్రజానీకానికి, సర్వేపల్లి ప్రజలకు ఏప్పుడు ఏ అవసరం వచ్చినా వెంటనే స్పదించి సహాయక చర్యలు చేయడానికి వైసిపి ప్రభుత్వం అండగా నిలుతుందన్నారు. బారీ వర్షాలు నేపద్యంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తామన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజలకు కందుకూరు నియోజకవర్గం సహ ఎటువంటి విపత్కర పరిస్దితి సంభవించినా ఎదుర్కోవడానికి సిద్దంగా ఉండాలని ఎటువంటి భయూందోళనలు లేకుండా దైర్యంగా ఉండాలని కోరుకుంటున్నాము. ఈకార్యక్రములోజట్పిటిసి సభ్యులు పోట్లూరి మణి, జిల్లా వైసిపి ఉపాద్యక్షులు మందల వెంకటశేషయ్య, పెంచలయ్య మండలలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## పునరావాస కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి
### కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** నెల్లూరు నగరవ్యాప్తంగా కరుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇబ్బంది పడకుండా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 13 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి బాధిత ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులతో మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలలో ప్రజలకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు పారిశుధ్యం తదితర సదుపాయాలను కల్పించి అవసరమైన అన్ని చర్యలను ప్రణాళిక బద్దంగా చేపట్టాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జెసిబిల సహాయంతో నగర వ్యాప్తంగా జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, ప్రధాన కాలువల ద్వారా వర్షపు నీటి పారుదలకు చేపట్టిన పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నగరవ్యాప్తంగా ఉన్న పెద్ద హోర్బింగులను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు గుర్తించి ప్రమాదకరమైన స్థితిలో ఉన్న వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రచారం కోసం వినియోగిస్తున్న ప్లెక్సీలు, పోస్టర్లు ఇతర హోర్డింగులు గుర్తించి వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ నిబంధనల మేరకు లేకుండా మురుగునీటి కాలువల పై నిర్మించిన రాంపులు, మెట్లు ఇతర నిర్మాణాలను అవసరమైన చోట జు సి బి బ్రేకర్స్ ద్వారా పగులకొట్టి వర్షపు నీరు పారుదలకు ఎటువంటి అడ్డంకులను లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. వెటర్నరీ వైద్యుని నేతృత్వంలో భారీ వర్షాలకు ఇబ్బంది పడుతున్న వీధి జంతువలను గుర్తించి వాటికి తగిన రక్షణ ఏర్పాటు చేయాలని అవసరమైన వాటిని సురక్షిత ప్రాంతాలకు, పశుశాలలకు తరలించాలని కమిషనర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ నగర వ్యాప్తంగా వర్షాలకు దెబ్బతిన్న చెట్లు, చెట్ల కొమ్మలను తొలగించాలని కమిషనర్ హెల్త్ ఆఫీసరును సిబ్బందిని ఆదేశించారు.

## బ్రాందిషాపుపైన అభ్యంతరం తెలిపిన
### కౌన్సిలర్ శివకుమార్‌రెడ్డి



**బుచ్చి అక్టోబర్ 15 ప్రభాతవార్త** నగర పాలక పంచాయితీలోని శాంతినగర్‌లో బ్రాందిషాపుపైన కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ దస్తగిరి అభ్యంతరం వ్యక్తం చేస్తు ఎక్సైజ్ సిఐ కెపి కిషర్‌కి వినతిపత్రం సమర్పిం చారు. ఈవిషయం కౌన్సిల్‌లో కూడా అ భ్యంతరం తెలిపినట్లు శివకుమార్‌రెడ్డి తెలిపారు. వెంటనే స్పందించిన సిఐ కిషోర్ పరిశీలిస్తామని హామి ఇచ్చారు.

## దాసరి పవన్‌స్వామి ఎంతో మోసం చేశాడు

**కావలి రూరల్, అక్టోబరు 15 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం పూలదొరువు గ్రామంలో అమ్మవారి ఆశ్రమం నిర్వాహకుడు దాసరి పవన్ స్వామి వల్ల కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె పంచాయతీ దూదేకులపాళెం గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడ్డామని మంగళవారం ఆయనపై కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ దాసరి పవన్‌స్వామి గత కొంత కాలంగా దూదేకులపాళెంలో నివాసం వుంటూ అక్కడి ప్రజలతో సఖ్యతగా వుంటూ వారిని అన్ని విధాల నమ్మించి ఎటువంటి పత్రాలు లేకుండా గ్రామస్తుల వద్ద నుండి దాదాపు 27 లక్షల రూపాయలు దాకా రకరకాల కారణాలతో తీసుకోవడం జరిగిందని తెలిపారు. పవన్‌స్వామి అందుబాటులో లేకపోవడంతో ఆయన భార్యను డబ్బులు అడుగగా ఆమె కొంతమందిని తీసుకొని గ్రామంలో కొందరిపై దాడి చేయడం జరిగిందని తెలిపారు. డబ్బులు అడిగినందుకు దాడి చేయడంతో కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## పాఠశాలలకు నేడు కూడా సెలవు : కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా బుధవారం కూడా పాఠశాలలకు, అంగన్‌వాడిలకు, జూనియర్ కళాశాలలకు జిల్లా కలెక్టర్ ఆనంద్ సెలవు ప్రకటించారు. నిరంతరం కురుస్తున్న వర్షాల దృష్ట్యా ముందస్తు చర్యగా పాఠశాలలకు అంగన్‌వాడీలకు జూనియర్ కళాశాలలకు సెలవుప్రకటించారు. ఎవరైనా సెలవులు ఉల్లంగించి పాఠశాలలు నడుపుతున్నవారిపై తగుచర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## 48 గంటల పాటు అందరూ అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో మరో 48 గంటల పాటు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో గడిచిన 24 గంటల్లో 80 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయిందన్నారు. జిల్లాలో 11 మండలాల్లో 100 మిల్లీ మీటర్లు పైగా వర్షపాతం నమోదయిందన్నారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రజల ప్రాణ ఆస్తి నష్టం జరగలేదని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రజలందరూ కూడా మరో 48 నుండి 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. భారతీయ వాతావరణ శాఖ మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురుస్తాయని సూచనల మేరకు ప్రజలందరూ కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లాలో భారీ వర్షాలను ఎదుర్కొనేందుకు యంత్రాంగం అంతా కూడా సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. జిల్లాలో అధికారులందరూ కూడా పనిచేసే చోటే ఉండాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైన చోట సురక్షిత ప్రాంతాల ప్రజలను అవసరమైన చోట సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. ఇతర లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. జిల్లాలో కావలి, ఆత్మకూరు, సంగం మండలాలలో తుఫాను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాలలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు, పాలు అన్ని రకాల సౌకర్యాలు అందించడానికి తీసుకున్నామని ఆయన చెప్పారు. తుఫాను నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు సహాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. జిల్లాలో సోమశిల జలాశయం 78 టీఎంసిల సామర్థ్యం ఉందని, ప్రస్తుతం 52 టిఎంసిలు వున్నాయని వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన తెలియజేశారు.

## తుఫాన్ ముప్పును ఎదుర్కొనేందుకు పోలీసు యంత్రాంగం సన్నద్ధం
### సిద్ధంగా ఉండాలంటూ పోలీస్ సిబ్బందికి ఆదేశాలు
### జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్





**నెల్లూరు క్రైం, అక్టోబర్ 15, ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాబోతున్న తుఫానును ఎదుర్కొనేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ తెలిపారు. ఈ మేరకు ఆయన జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలతో కూడిన ఆదేశాలు చేశారు. ఉపరిత ఆవర్తనం ఏర్పడి తీవ్ర వాయుగుండంగా, అది బలపడి తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ నిపుణులు అంచనా, జిల్లాకు భారీ వర్ష సూచన హెచ్చరికలకు అనుగుణంగా జిల్లా పోలీసు అధికారులు గుర్తించిన ముంపు ప్రభావిత ప్రాంతాలు, సెన్సిటివ్ ప్రాంతాలలో మరింత సంసిద్ధంగా ఉండాలని ఇప్పటికే జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసినట్లు తెలిపారు. పెన్నా పరివాహక తీరం, జిల్లాలోని ప్రధాన చెరువుల యొక్క పొర్లు కట్టలకు గండ్లు పడకుండా తీసుకొనే ముందస్తు చర్యలు, పాత పెన్నా బ్రిడ్జి వద్ద క్రుంగుతున్న గండిని ముందుగానే గుర్తించిన ట్రాఫిక్ పోలీసు చర్యలు, పరిస్థితులకు అనుగుణంగా ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి శాఖల వారితో కలిసి సమన్వయంతో పనిచేస్తున్న నెల్లూరు పోలీసు సిబ్బందిని అభినందిస్తూ మరింత అప్రమత్తతతో ఉండాలని సూచనలిచ్చారు. పొంగి పొర్లుతున్న వాగులు, వంకల వద్ద ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బారికేడ్లు ఏర్పాటు, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను ఇతర శాఖల సమన్వయంతో సురక్షిత ప్రాంతాలకు తరలింపు చర్యల్లో ఇప్పటికే పోలీస్ సిబ్బంది నిమగ్నమైనట్లు తెలిపారు. జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికను అనుసరించి కంటింజెంట్ ప్లాన్, చెక్ లిస్టులు తయారు చేసుకోవాలని, మండల కేంద్రాలలో ప్రత్యామ్నాయ విద్యుత్, టెలికమ్యునికేషన్, రేడియో కనక్టివిటీలకు అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన స్టేషన్‌లో అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు సాయిధ బలగాల స్టోర్, కమ్యునికేషన్ విభాగాల అధికారులకు అత్యవసర విపత్తు నిర్వహణ సామాగ్రి అనగా లైఫ్ జాకెట్లు, డ్రాగెన్ లైట్లు, ఉడ్ కట్టర్‌లు, రోప్‌లు, ఎమర్జెన్సీ, ఇలుమనేషన్ లైట్లు సిద్ధం చేసుకొని, అదే విధంగా రిస్క్యూ టీంలను సన్నద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలు తమకు కావాల్సిన అత్యవసర మందులు, నిత్యవసర నిల్వ ఉండే పాల పేకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. తీర మండలాలలో విధులలో ఉన్న పోలీసు అధికారులు లోతట్టు గ్రామాలు సందర్శించి, ప్రజలను అప్రమత్తం చేసి, రాబోయే పరిస్థితులను బట్టి ప్రాణ, ఆస్తి, మూగజీవాలను కాపాడుకునేందుకు వారిని తుఫాన్ షెల్టర్స్, సురక్షిత ప్రాంతాలకు తరలింపు చర్యలు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అందులో భాగంగా ఉలవపాడు పరిధిలోని లోతట్టు ప్రాంతాలలో ఉన్న 350 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులను, జోరు వానలో కూడా ట్రాఫిక్ విదులు నిర్వహించిన కానిస్టేబుల్ జి. అనిల్‌ను కూడా ఎస్పి అభినందించారు. 24/7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, భారీ వర్షాలు, వరదల వలన ఏమైనా ఘటనలు తలెత్తినా, అత్యవసర పరిస్థితి వచ్చినా, సమస్యలకు గురైనా ప్రజలు, వెంటనే డయల్ 112 కానీ, పోలీసు కంట్రోల్ రూం వాట్సాప్ నెంబర్ 9392903412కు, కలెక్టరేట్ నందు ఏర్పాటు చేయబడిన కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9440796370నకు సమాచారం తెలపాలని సూచించారు.

## అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం
### ఉల్లాస్ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలి
### నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** అక్ష్యరాస్యతతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి అధికారులతో కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మంగళవారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం అమలుకు జిల్లాకు 19718 మంది నిరక్షరాస్యులను అభ్యసకులకు తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 15 సంవత్సరాలు పైబడి ఉన్న నిరక్షరాస్యులు అలాగే గతంలో మధ్యలో బడి మానేసినటువంటి వారు ఈ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం ముఖ్యంగా స్వయం సహాయక బృందంలో ఉన్న చదువురాని మహిళలు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయాలు, వంట చేసేవారు, హెల్పర్లు అలాగే ప్రభుత్వ పాఠశాలలో రాత్రి వాచ్మెన్‌గా పనిచేస్తూ చదువురాని వారి కోసం, అంగన్‌వాడి కేంద్రాలలో పనిచేసే నిరక్షరాస్యులైన ఆయాల కోసం రూపొందించబడిందని చెప్పారు. ఇది చాలా మంచి కార్యక్రమం అని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంస్థలలో పనిచేసే చదువురాని వారు మొట్టమొదట చదువు నేర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆరు నెలల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ఫంక్షనల్ లిటరసీ, ఫైనాన్స్ లిటరసీ డిజిటల్ లిటరసీ మీద ఎక్కువ కేంద్రీకృతం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సర్వే మ్యాచింగ్ బ్యాచింగ్ 24వ తేదికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అక్షరాస్యత కేంద్రాల నిర్వహణ కోసం అంగన్‌వాడి కేంద్రాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వవల్సిందిగా పిడి ఐసిడిఎస్‌ను ఆదేశించారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే చదు వు రాని ఆయాలను, వంటచేసే వారిని, రాత్రివాచ్మెన్‌లను గుర్తించివారికి ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పిడి డిఆర్డిఏ నాగరాజు కుమారి, పిడి ఐసిడిఎస్ హేనాసుజన్, జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ సైక్లోన్ నోడల్ ఆఫీసర్ సుడిగాలి పర్యటన



**మనుబోలు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లా సైక్లోన్ నోడల్ ఆఫీసర్ కే.ఆదిశేషయ్య మంగళవారం గూడూరు డివిజన్లో తుఫాన్ ముందస్తు చర్యలు, సహాయ కార్యక్రమాలను పరిశీలించడం జరిగింది. ముందుగా మనుబోలు సెక్షన్ ఆఫీస్‌లో సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్ కుమార్‌ను అడిగి ముందస్తు చర్యల గురించి తెలుసుకోవడం జరిగింది. తరువాత గూడూరు డివిజన్ ఆఫీస్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేంద్రరెడ్డితో గూడూరు డివిజన్‌లో తీసుకుంటున్న ముందస్తు చర్యల గురించి తెలుసుకున్నారు. తరువాత సీజీఎం మాట్లాడుతూ గూడూరు డివిజన్‌లో సైక్లోన్ ముందస్తు చర్యలు అన్ని చేపట్టి ఉన్నారని, ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే చర్యలు చేపట్టేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పోల్స్ ముందుగానే సెక్షన్ ఆఫీస్‌లలో ఉంచుకోవాలని తెలిపారు. సెల్‌ఫోన్ ఛార్జింగ్ ఉంచుకోవాలని, కమ్యూనికేషన్ చాలా ముఖ్యమని తెలిపారు. వినియోగదారులు ఏ సమస్య వచ్చిన వెంటనే కంట్రోల్ రూమ్స్‌కు గాని, టోల్‌ఫ్రీ నెంబర్స్ 1912 కు గాని 1800425155333కు గాని, వాట్సప్ నెంబర్ 9133331912 కు తెలుపవచ్చని తెలిపారు. సైక్లోన్స్ సంభవించినప్పుడు మన సంస్థ అవసరం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి ప్రతి ఉద్యోగి హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండి వెంటనే విద్యుత్‌ను పునరుద్దరణ చేయాల్సి ఉంటుందని తెలిపారు. టీమ్స్ ఎక్కువగా ఏర్పాటు చేసుకోవాలని మ్యాన్ పవర్ ఎక్కువగా ఉంచుకోవాలని తెలిపారు. చిల్లకూరు సబ్ స్టేషన్‌లో విద్యుత్ సిబ్బందితో సమావేశం అయ్యారు. తరువాత కోట సబ్ డివిజన్ అధికారులతో రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్నారు. గూడూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేంద్రరెడ్డి, గూడూరు టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రసాద్, కోట సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.చిన్నయ్య, మనుబోలు అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్ కుమార్, సబ్ ఇంజనీర్ నాగార్జున, లైన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, కిషోర్, తేజ, చిల్లకూరు అసిస్టెంట్ ఇంజనీర్ శేషాద్రి, పొలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే లక్ష్యం : ఎమ్మెల్యే ఇంటూరి



**గుడ్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** గుడ్లూరు మండలంలో రెండో రోజు పల్లె పండుగ వారోత్స వాల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద దారకానిపాడు గ్రామంలో రూ.11లక్షలతో నూతన సీసీ రోడ్లు, దుప్పలంపాడు గ్రామంలో రూ.10లక్షల నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని, కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 15వ ఆర్థిక సంఘం నుంచి పంచాయతీలకునిధులు విడుదల చేయడం జరిగిందని, గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వంలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని పంచాయతీ వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని, కందుకూరు నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణం కోసం 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఏడు పదల వయసులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నారని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయగల విజనరీ లీడర్ నారాచంద్రబాబునాయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరక్టర్ బి.గంగాభవాని, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పంచాయతీ రాజ్ డీఈ వెంకటేశ్వరరావు, మండల ఎమ్మార్వో స్వర్ణలత, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పైడి ప్రసాద్, కాకుమాని కోటేశ్వరరావు, గుత్తా మాలకొండయ్య, సోమినేని హరినాథ్, ఉమ్మనేని సుబ్బారావు, చిత్తారి మల్లిఖార్జున, పువ్వాడి వేణుగోపాల్, జనసేన, బీజేపీనాయకులు, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బోగోలులో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**బిట్రగుంట, అక్టోబరు 15 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని ఇబ్రహీంపేట నందు మంగళవారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి వేడుకలను నిర్వహించారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎస్ .కె. నూరుద్దీన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు ల ర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిబిసి అడ్వకేట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకట రమణయ్య మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవల్ని కొనియాడారు. పేపర్ బాయ్ నుంచి శాస్త్రవేత్త వరకు, శాస్త్రవేత్త నుండి రాష్ట్రపతి వరకు ఎన్నో ఉన్నత పదవులు అలంకరించి వాటికి వన్నెతె చ్చార న్నా రు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల జనసేన పార్టీ మాజీ అధ్యక్షుడు దామా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నవగ్రహాలకు పసుపులేటి దంపతులు ప్రత్యేక పూజలు



**బిట్రగుంట, అక్టోబరు 15 ప్రభాతవార్త :** బోగోలు పంచాయతీలోని చెంచులక్ష్మీపురం గ్రామంలో మంగళవారం సీతాలక్షణ హనుమత్ సమేత శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో ఈ నెల 16వ తేదిన నూతనంగా ప్రతిష్ఠించనున్న నవగ్ర హాలకు, ధ్వజస్తంభానికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు పసుపులేటి సుధాకర్‌రావు దంపతులు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం యాగశాలలో హోమంలో పాల్గొని వేదపండితుల ఆశీర్వాదం పొందారు. నేడు ధ్వజస్తంభం, నవగ్రహాల ప్రతిష్ట. శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో బుధవారం జరగనున్న ధ్వజస్తంభ, నవగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గత మూడు రోజుల నుండి అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాల అనంతరం వీటిని ప్రతిష్ఠించనున్నారు.

## పంచాయితీ వారోత్సవాలు



**విడవలూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా 18వ తేది విడవలూరు, 19 వావిళ్ళ గ్రామాలలో పంచాయితీ వారోత్సవాలు జరుగుతాయి. ఈ కార్యక్రమానికి కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రానున్నట్లు స్థానిక ఎంపిడివో నగేష్ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరుకావాలని కోరారు.

## మొగిలిచర్ల, ముత్యాలపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**లింగసముద్రం, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** మండలంలోని ముత్యాలపాడు, మొగిలిచర్ల గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలతో రైతులు పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టి మేలు అయిన దిగుబడులను సాధించాలని అన్నారు. ట్రైకో డెర్మా విరిడి 105 కేజీలు రైతు సేవా కేంద్రాలకు వచ్చిందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొగిలిచర్ల పశుసంవర్ధకశాఖ క్షేత్ర సహాయకురాలు రమణమ్మ మాట్లాడుతూ చూడి పశువులకు అంటు వ్యాధులు రాకుండా సకాలంలో టీకాలు వేయించాలని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ తరుపున మార్కెట్ అసిస్టెంట్ మాట్లాడుతూ ప్రతి రైతు మార్కెట్ యార్డులో ఉన్న ధరలకు అనుకూలంగా సమాచారం తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రేమలత, దీప, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## యరారెడ్డిపాలెం గ్రామంలో గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**లింగసముద్రం, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో 2 రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని యార్రారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ ఎస్టీ కాలనీ నివాసులు పనులకు పోలేనందున ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో మంగళవారం అధికారులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఎస్టీ కాలనీలోని 43 కుటుంబాలకు గ్రామ టీడీపీ నాయకులు రాజారపు మాలకొండయ్య, ఉట్లపల్లి పెద్ద మాధవరావు బియ్యం, నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఎల్.లక్ష్మీనారాయణ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల్ని అప్రమత్తం చేసిన రూరల్ సిఐ రాజేశ్వరరావు



**కావలి, అక్టోబరు 15 ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావం వల్ల కావలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గ్రామాల్ని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వరరావు పోలీస్ సిబ్బందితో మంగళవారం పరిశీలించారు. తుఫాన్ హెచ్చరికల్ని గ్రామస్తులకు తెలియజేసి అవగాహన కల్పించారు. తుఫాన్ ఇబ్బందులు వుంటే వెంటనే సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు తెలిపారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలివెళ్లేందుకు సిద్దంగా వుండాలని తెలిపారు.

## జోరు వర్షం.. పోలీసు, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తం



**మనుబోలు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** మండలంలో జోరు వర్షాలు ప్రారంభమయ్యాయి. బంగాళఖాతంలో అల్పపీడనంతో విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ ప్రయత్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు. నెల్లూరు జిల్లాలో ఆరెంజ్ హెచ్చరిక జారీ అయింది. దీంతో తహశీల్దార్ సుబ్బయ్య ఆర్ఐలు వీఆర్వోలు లోతట్టు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. సీఐ రాంబాబు, ఎస్సై శివ రాకేష్ కండలేరు ప్రాంతాన్ని పరిశీలించారు. భారీ వర్షాలు కురిస్తే కండలేరు పొట్టేలు కాలువ వరదలతో ముంచెత్తుతాయి. ముందు జాగ్రత్త చర్యలుగా అధికారులు పేదలు నివసించే కాలనీలో పర్యటించి పలు ఆదేశాలు ఇచ్చారు.

## తుఫాన్ పట్ల పంచాయితీ కార్యదర్శులు ఆప్రమత్తంగా వుండాలి

**రాపూరు, అక్టోబరు15 ప్రభాతవార్త :** బంగాళఖాతంలో ఎర్పడ్డ అల్పపీడనం కారణంగా ఏర్పడిన తుఫాన్ పట్ల రాపూరు మండలంలోని అన్నిగ్రామ పంచాయితీల కార్యదర్శులు ఆప్రమత్తంగా వుండాలని రాపూరు యంపీడీఓ మారెళ్ళ భవాని సూచించారు. మంగ ళవారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున గ్రామాలలోవుంటూ ఎప్పటికప్పుడు వర్షం ప్రభావాన్ని గుర్తించడంతో పాటు గ్రామ ంలోని చెరువులు, వాగుల పరిస్థితిని ఎప్పటికప్పుడుగమనిస్తూ వుండాల న్నారు. ఎదన్నా ప్రమాదం జరుగుతుందన్న అనుమానం వుంటే వెంటనే ఉన్న తాధికారుల కుసమాచారం అందించాలని కోరారు.

## ప్రారంబానికి సిద్దమైన మద్యం దుకాణాలు

**రాపూరు, అక్టోబరు15 ప్రబాతవార్త :** రాష్ట ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన మద్యం విధానంలో లాటరీ ద్వారా సోమవారం దుకాణాలు చెల్లించుకున్న వారు బుదవారం వారి వ్యాపారాన్ని ప్రారంబించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే మద్యం దుకాణాలకు సంబందించిన తోలి వాయిదా లైసెన్స్ పీజు చెల్లించిన వారు సరకును కోనుగోలు చేసేందుకు డీ.డీలు తీసుకున్నారు. రాపూరు మండలంలో మొత్తం 4 దుకాణాలు వుండగా వీటిలో రాపూరు పట్టణంలో రెండు దుకాణాలు, రామిదెవిపల్లి రోడ్డులో ఒకటి, గోనుపల్లి గ్రామంలో ఒక దుకాణం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే దుకాణాలు ఏర్పాటు చేసే గదులకు రంగులు వేసి, అందులో పర్నిఛర్ సైతం ఏర్పాటు చేసుకున్నారు. మండలంలోని మందు బాబులు సైతం ఇకపై తమకు తక్కువ ధరకే నాణ్యమైన మద్యం దోరుకుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల ంలోని నాలుగు మద్యం దుకాణాలను తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులే దక్కించుకోవడం విశేషం.

## అంబులెన్స్‌ల తయారీలోకి ఇసుజు-డిమ్యాక్స్

**నెల్లూరు, అక్టోబరు15 ప్రభాతవార్త-విద్య :** తమ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలను అందుకున్నతాము నేడు అంబులెన్స్‌ల తయారీ రంగంలోకి ప్రవేశించటం సంతోషంగా ఉందని, వైద్య, అవసరాల నిమిత్తతం తమ సంస్ద ఇసుజు-డిమ్యాక్స్ అంబులెన్స్‌ను తయారు చేయటం గర్వకారణమని ఇసుజు మోటార్స్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ తోరు కిషిమోటొ పేర్కొన్నారు. మంగళవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు 14 బెస్ట్ ఇన్ క్లాస్ లక్షణాలతో భారతీయ మార్కెట్‌కోసం దీనిని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నింబధనలను అనుగుణంగా ఇసుజు డి-మ్యాక్స్ ఎఐఎస్-125ను రూపొందించామన్నారు. డిమాక్స్ అంబులెన్స్ పట్టన, రూరల్ ప్రాంత రోడ్లను దృష్టిలో ఉంచుకుని తయారుచేశామని, ఇందులో ఎబిఎస్, ఈడిబి, ట్రాక్షన్ కం ట్రోల్ సిస్టమ్, ఈసిహెచ్, ఈబిఏ, బిఓఎస్, అత్యాధునిక బద్రతా ఫీచర్స్ ఈ వాహనం ప్రత్యేక అని పేర్కొన్నారు. అలాగే డ్రైవర్, కో డ్రైవర్స్‌కు ఎయిర్‌బ్యాక్ సదుపాయం, ముందు బాగం క్యాబిన్ కొరకు కొలాప్సిబెల్ స్టీరింగ్ సిస్టమ్ అమర్చట ం జరిగిందన్నారు. వైద్య అవసరాల కోసం ఎదురు చూసే బాధితులకు కావాల్సిన అన్నీ సదుపాయాలను ఇందులో పొందుపరిచామన్నారు. ఈ వాహనం ప్రారంభ దర 26లక్షలవరకు మోడల్స్‌ను బట్టి అందుబాటులో ఉంటాయని అందరూ తమను ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్ద ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోటులు పంపిణీ



**రాపూరు, అక్టోబరు15 ప్రబాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ భూపతి జయమ్మ ఆదేశాలతో కార్యదర్శి చెంచయ్య రెయిన్ కోట్లను మంగళవారం రాపూరు సచివాలయం 1లో పంపిణీ చేశారు. ప్రస్తుతం వానలు బాగా పడుతుండటంతో సిబ్బంది పనిచేసేందుకు ఇబ్బందులు పడుతుండటం గుర్తించి సర్పంచ్ సూచనల మేరకు సిబ్బందికి ఈ రెయిన్ కోట్‌లు పంపిణీ చేసినట్లు కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు భూపతి జయరామయ్య, పారిశుధ్య సిబ్బంది తదితరులున్నారు.

## వరిలో కాండం కుళ్ళు ఆకు మచ్చ వ్యాధి నివారణపై అవగాహన



**వంగిలి(రావూరు), అక్టోబరు15 ప్రభాతవార్త :** మండలంలోని వంగిలి గ్రామంలో పోలం పిలుస్తుంది కార్యక్రమంలో బాగంగా వరి నారుమడిలో వచ్చేకాండం కుళ్ళు, ఆకుమచ్చ వ్యాధిల నివారణకు తీసుకోవాల్సి న చర్యలపై రైతులకు మంగళవారం మండల వ్యవసాయఅధికారి సోమ సుందర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో వరి సాగులోపద్దతులను రైతులకు వివరించారు. ప్రధానంగా వరి విత్తనాలకి కార్బన్డెజుమ్ లేదా యం45ను 3 గ్రాముల చోప్పునకేజి వరి విత్తనాలకు 75 గ్రాములు మందును కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. 25 రోజుల వరి నారుమడికి 1 కేజి కార్బోఫ్యూరాన్ గుళికలను వాడాలన్నారు. దీని వల్ల వరి నాటిన తరువాత ఉల్లికోడు, కాండం తోలుచు పురుగులను నివారించవచ్చని తెలిపారు. ఈ పోలం పిలుస్తోంది కార్యక్రమంలో టీడిపి నాయకుడు కూకాటి పెంచలయ్య, విఆర్ఓ రామయ్య, గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ మద్యం దుకాణాలు మూత

**మనుబోలు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొత్త మద్యం విధానం తీసుకురావడంతో గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మద్యం దుకాణాలను మంగళవారం మూసివేశారు. నేటి నుండి కొత్త మద్యం దుకాణాలు లాటరీలో దక్కించుకున్న ముగ్గురు వ్యక్తులకు బ్రాందీ షాపులను ఎక్సైజ్ శాఖ కేటాయిస్తారు. ఈ ప్రయత్నంలో ఎక్సైజ్ ఎస్సైలు, సిబ్బంది మంగళవారం సాయంత్రం మడమనూరు, మనుబోలు బీసీ కాలనీ, పిడూరు రోడ్డు, కాగితాల పూరు, బద్దెవోలు గ్రామంలో షాపులను సీజ్ చేసి సిబ్బందిని ఇంటికి పంపించారు. ఎన్నికలైన తరువాత నాణ్యమైన మద్యం కోసం మందుబాబులు ఎదురుచూస్తున్నారు. తక్కువ ధరకు వచ్చే ఈ బ్రాందీ, విస్కీ, బీర్లు కోసం బుధవారం నుండి అమ్మకాలు జరుగుతున్నాయి. వైకాపా ప్రభుత్వంలో ఐదేళ్లపాటు నాసిరకం మద్యం తాగి మందుబాబులు ఆ ప్రభుత్వాన్ని గద్దెదించిన సంగతి తెలిసిందే. మందుబాబులకు ఇంత పవర్ ఉంటుందా అని ఆ ప్రభుత్వాన్ని ఓడించి కొత్త ప్రభుత్వానికి పట్టం కట్టారు. ఈ విషయాన్ని గ్రహించిన కూటమి ప్రభుత్వం మందుబాబులకు నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవడం గమనార్హం. ప్రస్తుతం మూడు షాపులు బుధవారం నుండి మండలంలో తెరుచుకోనున్నాయి. కాగితాలపూరు రోడ్డులో అక్కడే షాపు నిర్వహించనున్నారు. బీసీకాలనీలో ఉన్న షాపును హైవేలోకి తీసుకొస్తారు.

## రైతులకు సబ్సీడీ పై వరి విత్తనాలు పంపిణీ



**ముత్తుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం, తాళ్లపూడి రైతు సేవ కేంద్రం పరిధిలో సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి ఆదేశాలు మేరకు రైతులకు సబ్సీడీ పై వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మామిడిపూడి టిడిపి నాయకులు చిల్లకూరు శ్రీనివాస్ రెడ్డి, కాకిబాబు, పంచాయితీ సెక్రటరీ కె. ప్రసాద్, వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఎవరు ఈ వేటకు వెళ్లొద్దు
## రూరల్ డిఎస్పి గంటానేని శ్రీనివాసరావు



**ముత్తకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో అల్పపీడన ధోరణి సందర్భంగా మత్స్యకారులు ఎవరు సముద్రపేటకు వెళ్లొద్ధని గంటమనేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయనతో సిఐ రవి నాయక్ ముత్తుకూరు ఎస్ఐ నాగార్జున రెడ్డి, ఫోర్ట్ ఎస్ఐ శ్రీనివాసు రెడ్డిలు స్థానిక టిడిపి నాయకులు మాజీ, ఉప సర్పంచ్ వావిల జనార్ధన్‌తో కలిసి సముద్ర తీర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రూరల్ డిఎస్పి మాట్లాడుతూ తుఫాను ఎదుర్కొనేందుకు అధికారులందరూ సిద్ధంగా ఉన్నారని ఎవరు కూడా భయపడాల్సి న అవసరం లేదన్నారు. అధికారులు గ్రామాల్లో ఉండి తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఎవరైనా మత్స్యకారులు వేటకు వెళ్లి ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ కూడా నిరంతరం గ్రామాల్లో ఉంటుందని ఏమైనా అవసరం వస్తే సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

## మల్లిదేవి బ్రిడ్జి పరిశీలన



**విడవలూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** మండల కేంద్రం జాన్ పేట, మన్మధరావు పేట, చిలికల గ్రామాలకు వెళ్లే మార్గం మల్లిదేవి బ్రిడ్జిని ఎంపిడివో నగేష్ కుమారి మంగళవారం పరిశీలించారు. మల్లిదేవి కాలువ ప్రజల రాక పోకలకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలియ జేశారు. తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉం డాలి అవసరమైతే అధికారులను సంప్రదించాలని తద్వారా సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. అటు ఇటు రవాణా చేసే వాహనదారులు, రైతులు మల్లిదేవి కాలువను గమనించి జాగ్రత్తగా ప్రయాణం చేయాలన్నారు.

## కాకాణిని సన్మానించిన కోవూరు నియోజకర్గం వైసిపి నేతలు



**బుచ్చి అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డిని ఆయన నివాసంలో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వీరిచలపతిరావు, ఎపిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, జిల్లా వ్యవసాయ సలహామండలి మాజీ అధ్యక్షులు దొడ్డం రెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం నగర పార్టీ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, బుచ్చి మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు మావూలూరు శ్రీనివాసులురెడ్డి, విడవలూరు మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, నాయకులు కడివేటి శ్రీనివాసులురెడ్డి, కడివేటి అన్వేష్‌రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు.

## శాఖవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**వలేటివారిపాలెం అక్టోబరు 15, ప్రభాతవార్త :** మండలంలోని శాఖవ రం గ్రామంలో మంగళవారం వ్యవసా యశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తు ంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర ్భంగా రైతు భరోసా కేంద్రంలో రైతులుతో వ్యవసాయ అధికారి హేమంత్ భరత్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాలతో మినుమ రైతులు చేపట్టాల్సి న మెళుకవలను వివరించారు. అక్టోబరులో వేసిన మినుము 20నుంచి 25రోజుల వయస్సు లో ఉందన్నారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికవర్షాలకు చేలల్లో నీరు నిలువకుండా చూడాలన్నారు. వర్షపు నీటిని ఎపుటికపుడు బయటకి పంపే ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు. వర్షాలకు కలుపు విచ్చలవిడిగా వచ్చే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు పొలం ఆరిన తరువాత గొర్రుతో సేద్యం చేయాలన్నారు. అదేవిధంగా వ్యవసాయంలో ఆధునిక పద్దతులను పాటించాలన్నారు. సాంకేతికపరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయసిబ్బంది ప్రభు, సురేష్, పశుసంవర్ధకసహాయకులు వెంకటరావుతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## వర్షాలకు అప్రమత్తం- వలేటివారిపాలెం ఎస్సై



**వలేటివారిపాలెం అక్టోబరు 15, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలోఏర్పడిన అల్పపీడనద్రోణి సందర్భంగా విస్తారంగా వర్షాలు పడుతునా ్నయని వలేటివారిపాలెం ఎస్సై ్ మరిడి నాయుడు అన్నారు. ఈ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన మంగళవారం ప్రజలకు సూచించారు. ఏ అవసరము వచ్చినా తమను సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు. వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని నాయుడు ప్రజలకు భరోసా ఇచ్చారు.

## బదిలీ ఉత్తర్వులను ఉపసంహరించండి

**వలేటివారిపాలెం అక్టోబరు 15, ప్రభాతవార్త :** మండలంలోని అంకభూపాలపురం అప్పరి ప్రైమరి పాఠశాలకు చెందిన మల్లేశ్వరి అనే ఉపాధ్యాయురాలిని సుమారు 100కి.మీదూరంలోని వరికుంటపాడు మండలానికి బదిలీచేశారు. దీంతో ఆమె తన వ్యక్తిగత, కుటుంబ సమస్యల దృష్ట్యా సుదూరంలోని పాఠశాల విధులకు హాజరుకాలేనని ఈమెతోపాటు పలువురు డైరెక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్ వారికి అక్టోబరు 4న విజ్ఞప్తిచేశారు. ఈ విషయంలో బాధితుల విజ్ఞప్తిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా జిల్లా విద్యాశాఖాధికారులుకు అక్టోబరు 21న పంపిన లేఖలో డైరక్టర్ పేర్కొన్నారు. ఈనేపద్యంలో ఇతర జిల్లాలకి చెందిన ఉపాద్యాయులుకు అందుబాటులోని పాఠశాలల్లో చేరినట్లు తెలిసింది. ఇందులో బాగంగానే మల్లేశ్వరి విషయమై ఏదైనా ఇతర పాఠశాలలకు సర్దుబాటు చేయాలని నెల్లూరు డీఈవోకి సూచించారు. వలేటివారిపాలెం మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్దులకు తగిన రేషియోలో ఉపాద్యాయులు లేరు. ఈ విషయములో ఈమెకు తగు న్యాయం చేయాల్సిందిగా కుటుంబసభ్యులుతోపాటు పలువురు అధికారులకు విజ్ఞప్తిచేస్తున్నారు.

## పోలంగారిపల్లిలో పొలం పిలుస్తోంది



**సీతారామపురం అక్టోబర్ 15ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని పోలంగారిపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తొంది కార్యక్రమం వ్యవసాయాధికారిచెన్నారెడ్డి నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు సాగులో ఉన్న వరి పొలంలో సందర్శించడం జరిగిందని వరిలో కాండం తొలుచుపురుగు గుర్తించడం జరిగిందని చెప్పారు. దీని నివారణకు లీటర్ నీటికి 2 గ్రాములు క్లోరైడ్ కలిపి పిచికారి చేయాలని రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డు అసిస్టెంట్ చిరంజీవి, అనిమల్ అసిస్టెంట్ శ్వేత, విఏఏ నరేంద్ర, రైతులు పాల్గొన్నారు..

## భయపడొద్దు అండగా ఉంటాం - టిడిపి నాయకులు ఆవుల వాసు



**విడవలూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** మండలంలో రామతీర్ధం, రామచంద్రాపురం తీర ప్రాంత మత్స్యకారులు, గిరిజనులు తుఫాన్ పట్ల భయపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని మండల టిడిపి నాయకులు ఆవుల వాసు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో తీర ప్రాంతాలను స్వచ్ఛందంగా పరిశీలించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చోట అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చోట అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. తుఫాన్ ప్రభావం మీద అవగాహన కల్పిస్తూ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. తుఫాన్ తగ్గేంత వరకు తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే స్థానిక నాయకులకు సమాచారం అందజేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీహరికోట, గోపి, చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నా నది పోర్లు కట్టలు దిట్టం



**విడవలూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** మండలం ముదివర్తి ఊటుకూరు గ్రామాల సంబంధించి పెన్నా నది పోర్లు కట్టలు కట్టుదిట్టంగా ఉన్నాయని ఎంపిడివో నగేష్ కుమారి ఆయా గ్రామాలను పరిశీలించారు. భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలియజేస్తుంది. క్రింద స్థాయి అధికారులు తుఫాన్ పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. కొంతమంది ప్రజలు పూరి గుడిసెల్లో నివాసం ఉండడం గమినించడం జరిగింది. వారికి వర్షాలు పట్ల అవగాహన తెలిపి సురక్షిత తుఫాన్ షెల్టర్లకు వెళ్ళమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, వీఆర్ఓలు భాస్కర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామి వారికి వెండి సర్వాంగ కవచం



**బుచ్చి అక్టోబర్ 15 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని కోదండరామస్వామి వారి సన్నిధిలో ప్రసన్నాంజనేయస్వామి వారికి వెండి సర్వాంగ కవచం సమర్పించారు. ఉదయం స్వామి వారికి పూర్వాభద్ర నక్షత్రం, మంగళవారం ఉదయం శ్రీప్రసన్నాంజనేయస్వామి వారికి పంచగవ్య ప్రాసన, పుణ్యాహవచన పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి వెండి సర్వాంగ కవచం సమర్పించారు. కవచాన్ని సమర్పించిన దాతలు అత్తిపల్లి క్రిష్ణమోహన్‌రెడ్డి, దువ్వూరు వెంకట క్రిష్ణమోహన్‌రెడ్డి, దువ్వూరు వెంకట క్రిష్ణారెడ్డి, పైడా రవి, బద్దిపూడి శ్రీనివాసులురెడ్డి, యేల్చూరు సురేష్, సరాబు సురేష్, పడిదం ప్రసాద్, పడిదం సురేష్, రేబాల వెంకక్రిష్ణారెడ్డి, యేటూరు గాయిత్రి, తిరుపతి సుకుమార్ కాగా వ్యవస్థాపక ధర్మకర్త దాతలుకు ప్రసాదాలు అందజేశారు.

## సమస్యలు వస్తే వెంటనే కంట్రోల్ రూమ్‌లకు తెలియజేయండి

హెల్ప్ లైన్ నెంబర్లు 0861 - 2331261, 7995576699, 1077



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సమస్యలు వస్తే వెంటనే కంట్రోల్ రూమ్‌లకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. పెన్నా బ్రిడ్జికి గండిని ఎస్పి కృష్ణకాంత్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ మంగళవారం పరిశీలించారు. నది ఒడ్డున నివసిస్తున్న ప్రజలతో మాట్లాడారు. భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలన్నారు. సురక్ష ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు ఎవరైనా చెప్పారా అని అడగడంతో తెలియజేశారని వారు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరో 72 గంటల పాటు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని ఆయన సూచించారు. జిల్లాలో కోస్తా తీర ప్రాంతాలకు సంబంధించిన మండలాలకు చెందిన 42 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని, సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులను తిరిగి తమ గ్రామాలకు రప్పించామని, సముద్రంలో మత్స్యకారులు ఎవరూ లేరని చెప్పారు. మీడియా వారు కూడా తమకు తెలిసిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పి కృష్ణకాంత్ మాట్లాడుతూ జిల్లాలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని, జిల్లా ప్రజలందరూ కూడా భారీ వర్షం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున వాగులు, వంకల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. సోమశిల జలాశయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. భారీ వర్షాలను ఎదుర్కోవడానికి రెవెన్యూ సహకారంతో పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం నెల్లూరు చెరువు అలుగును కలెక్టర్, ఎస్పి పరిశీలించారు. స్థానిక నాయకులు, గ్రామ కార్యదర్శి అలుగు వివరాలను కలెక్టర్‌కు వివరించారు.

## తీర ప్రాంతాల్లో కావలి రూరల్ సిఐ పర్యటన



**బిట్రగుంట, అక్టోబరు 15 ప్రభాతవార్త** బోగోలు, అల్లూరు మండలాల తీర ప్రాంతాల సరిహద్దుల్లో కావలి రూరల్ సిఐ పాపారావు పర్యటించారు. తుఫాన్, భారీ వర్షాల నేపథ్యంలో సముద్రం అలలు, ముంగమూరు, గోగులపల్లి, ఏనుగులబావి కల్వర్టులు, జువ్వలదిన్నె, తాటిచెట్లపాళెం, బంగారుపాళెం, ముంగమూరు గ్రామాల్లో పర్యటించి భారీ వర్షాలు ఎక్కువైతే కల్వర్టులు పొంగి ఈ గ్రామాలు ముంపుకు గురికాకముందే సురక్షిత పునరావాస కేంద్రాలకు అవసరమైతే తరలిరావాలని వారికి విజ్ఞప్తి చేశారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా పోలీస్ యంత్రాంగానికి సహకరించాలని కోరారు. మత్స్యకారులు పొరపాటున కూడా చేపల వేటకు వెళ్లవద్దని, ఎవరైనా వెళ్లి వుంటే వారికి సమాచారం అందించి స్వగ్రామాలకు రావాల్సిందిగా కుటుంబ సభ్యులు తెలియజేయాలని సూచించారు. సిఐ వెంట బిట్రగుంట, అల్లూరు ఎస్ఐలు భోజ్యనాయక్, కిషోర్‌బాబు, పోలీస్ సిబ్బంది వున్నారు.

## అండగా ఉంటాం...అజాగ్రత్త వద్దు



**బిట్రగుంట, అక్టోబరు 15 ప్రభాతవార్త** భారీ వర్షాలు, తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు మునకకు గురై గ్రామాల్లో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలిరావాలని మండల తహశీల్దార్ మలిశెట్టి సురేష్ బాబు విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ సిబ్బందితో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం భారీ వర్షాలకు మునకకు గురై గ్రామాలు, తీర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. పునరావాస కేంద్రాల్ని సిద్దంగా వుంచామని తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అజాగ్రత్తగా వుండవద్దని తెలిపారు.

## వర్షాలతో ఇబ్బందులు పడుతున్న బాధితులకు భోజన వసతి



**కావలి రూరల్, అక్టోబరు 15 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన అద్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజవాడ ప్రసన్నకుమార్ సహకారంతో మంగళవారం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో ఇళ్లలోకి నీరు వచ్చి ఇబ్బందులు పడుతున్న 130 మంది బాధితులకు భోజన వసతి కల్పించారు. అనంతరం బెజవాడ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా కావలి పట్టణంలో భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సూచనలతో ముసునూరులో 130 మంది బాధితులకు భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి, అద్వి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజవాడ ప్రసన్నకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీఎన్‌జీజీఓస్ కో ఆప్షన్ ద్వారా ఖాళీ పోస్టుల ఎన్నిక



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** ఏపీఎన్‌జీజీఓస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గంలో ఏర్పడిన ఖాళీ పోస్టులలో సోమవారం కో ఆప్షన్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు అధ్యక్షతన జరిగింది. ఈ ఎన్నికలకు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కేవీ శివారెడ్డి ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అయిన కామ్రేడ్ కిలారు జగదీశ్వర రావుని నియమించడం జరిగింది. ఈ ఎన్నికల్లో జిల్లా కార్యదర్శిగా జలవనరుల శాఖ నుండి గాదిరాజు రామకృష్ణ, జిల్లా కోశాధికారిగా జిల్లా పరిషత్ శాఖ నుండి లాక్కకుల పెంచలయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా ట్రెజరీ శాఖ నుండి పి. కిరణ్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ నుండి పులి సతీష్ బాబు, సంయుక్త కార్యదర్శిగా జలవనరుల శాఖ నుండి ఏవీ కృష్ణ కుమార్‌లను జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని తాలుకాల అధ్యక్ష కార్యదర్శుల అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు అందరూ పై పోస్టులను ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు ఆంజనేయ వర్మ, ఉపాధ్యక్షులు కరుణమ్మ, మధు, కృష్ణంరాజు, శ్రీధర్, జిల్లా సంయుక్త కార్యదర్శులు గిరి, విజయకుమార్, రాజేంద్ర ప్రసాద్, సువర్ణ జిల్లా మహిళా విభాగం చైర్ పర్సన్ చిన్నమ్మ, స్వర్ణలత, అన్ని తాలుకాల అధ్యక్ష, కార్యదర్శులు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## భార్య ఉండగానే మరో పెళ్లికి సిద్ధం



**విడవలూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** మండల కేంద్రం గిరిజన కాలనీకి చెందిన ఇండ్ల అర్చన ఏడు సంవత్సరాల క్రితం ఊటుకూరు పంచాయితీ శంకర్ నగర్ కాలనీకి చెందిన ఇండ్ల గణేష్‌తో వివాహం జరిగిందని మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త తరచు మద్యం సేవించి మానసికంగా, శారీరకంగా వేధించేవాడు గత ఎనిమిది నెలల క్రితం ఇంటి నుండి బయటకు కొట్టి తరిమేశాడు. అప్పటి నుండి తన సోదరి వద్దనే ఉంటూ నెల్లూరు దిశా పోలీస్ స్టేషన్‌లో ఏప్రిల్ 4వ తేది ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సమస్య గ్రామ పెద్దల మధ్య జరిగిన పరిష్కారం కాలేదని ఆవేదన చెందింది. దిశ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోపోగా తన భర్త మరో పెళ్లికి సిద్ధపడి భర్త గణేష్ సోదరి సహాకారంతో పెళ్లి చూపులు కూడా జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. తన జీవితం నాశనం అయిపోతుందని నా భర్త కావాలంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా ప్రయోజనం లేకపోయిందని కన్నీటితో తెలియజేశారు. జిల్లా ఉన్నత అధికారులైన తమకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి



**ఇందుకూరుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త** అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నందున జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య సందర్శించి ఎమర్జెన్సీ మెడికల్ టీం వివరాలు, అందుబాటులో ఉంచిన అత్యవసర మందులు, ఈ నాలుగు రోజుల్లో డెలివరీ కాబడే గర్భవతులు గురించి చర్చించి ప్రతి ఒక్క వైద్య సిబ్బంది హెడ్ క్వార్టర్‌లో ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు తుఫాన్ షెల్టర్స్‌లో ఉన్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసుకుంటూ అత్యవసర వైద్య సేవలు అందించే విధంగా అందరూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ బ్రహ్మేశ్వర్ నాయుడు, జిల్లా ఏపిడిమిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్, హెచ్ఈఓ శ్రీనివాసులు, సీసీ సాయిరాం కిషోర్, ఫార్మసీ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎల్‌డీ కంప్యూటర్ మహేష్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## చెరువును పరిశీలించిన తహసిల్‌దార్



**జలదంకి, అక్టోబర్15, ప్రభాతవార్త:** జలదంకి పెద్దచెరువును తహసిల్‌దార్ ప్రమీల మంగళవారం పరిశీలించారు.ప్రస్తుతం వర్షాల నేపధ్యంలోఆమె చెరువువద్దకు చేరుకొని కట్ట పటిష్టత,తూముల స్థితిగతులు తదితరాలను చూశారు.ఇరిగేషన్ అదికారులతో చర్చించారు.ఎలాంటి పరిస్థితినైన ఎదుర్కొనేందుకు సన్నదంగ వుండాలని సూచించారు.అనంతరం రైతులతో మాట్లాడారు చెరువు ఆయకట్టు ఎంత అనధికారకంగ ఇంకెంతవుంది చివరి ఆయకట్టు ఎంత అన్నవివరాలను తెలుసుకున్నారు.అలాగే స్థానిక గట్టుపల్లి సెంటర్ సమీపంలో గౌరవరం మేజర్ కాలువగట్టున గుడిసెలలో నివాసముంటున్న గిరిజనుల వద్దకువెళ్ళి స్థితిగతులను అడిగితెలుసుకున్నారు. తుఫాను,వర్షాల సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలగూర్చి తెలియజేశారు. తహసిల్‌దార్ వెంట ఆర్.ఐ శ్రీజ,ఇరిగేషన్ డిఇ రామారావు,తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ మధుమోహన్‌రెడ్డి,రైతులు వున్నారు.

## మొక్కలు తెచ్చారు.. నాటడం మరిచారు



**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఇటీవల కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కార్యక్రమానికి సంబంధించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంబంధిత డ్వామా అధికారులు చేపట్టారు. అయితే తెచ్చిన చెట్లలో కొన్ని ఎంపీడీవో కార్యాలయ గోడ పక్కన పడవేశారే తప్ప వాటిని తీసుకెళ్లి ప్రస్తుతం ఈ వర్షాకాలంలో నాటే పరిస్థితి ఎవరూ చేపట్టకపోవడం గమనార్హం. దీంతో గత 20 రోజులుగా మొక్కలు ఆ ప్రాంతంలోనే పడి ఉండడం గమనార్హం.

## వాగును పరిశీలించిన అధికారులు



**పొదలకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** మండలంలోని ఆల్తూర్తి గ్రామం వద్ద వున్న తిప్ప వాగు గత రెండు రోజులు నుండి ఎడ తెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మంగళవారం పొదలకూరు సిఐ రాంబాబు, ఎస్ఐ హనీఫ్ స్థానిక అధికారులు, నాయకులతో కలిసి వాగును పరిశీలించారు. వాగుకు రెండు వైపుల రాకపోకలు సాగకుండా కొక్కెన్లతో వాగుకి రెండు వైపులా గాడి తీపించారు., ముళ్లకంచె వేయించారు. గ్రామస్తులకు, పశువులు మేపుకునే వారికి పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి వర్క్ ఇన్స్పెక్టర్ రియాజ్, పంచాయితీ సెక్రటరీ సురేష్, తేదేపా నాయకులు ఉప్పలమర్తి ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఖాధర్ భాషా, అట్లా శివనారాయణ, కొల్లిబోయిన శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కావలి డిఎస్పీ శ్రీధర్‌కు జాతీయ రక్తదాన దినోత్సవం పురస్కారం




**కావలి, అక్టోబరు 15 ప్రభాతవార్త** కావలి డిఎస్పీ శ్రీధర్‌కు జిల్లా స్థాయి జాతీయ రక్తదాన దినోత్సవ పురస్కారాన్ని కావలి రెడ్‌క్రాస్ ప్రతినిధులు మంగళవారం అందజేశారు. జాతీయ రక్తదాన దినోత్సవాల సందర్భంగా ఇటీవల జిల్లా స్థాయిలో అత్యధికంగా రక్తదాతలను సమీకరించిన మోటివేటర్లకు పురస్కారాలు అందజేశారు. గత పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా అత్యధిక సంఖ్యతో రక్తదాన శిబిరం నిర్వహించిన కావలి సబ్ డివిజనల్ పోలీస్ వారు ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.అయితే కావలి డిఎస్పీ శ్రీధర్ తిరుమల బ్రహ్మోత్సవాల ప్రత్యేక విధులలో భాగంగా అందుబాటులో లేనందున ఈ కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు. ఈ రోజు జిల్లా శాఖ తరపున కావలి రెడ్‌క్రాస్ ప్రతినిధులు డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ శ్రీధర్‌కు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు. తాను రాయలసీమలో పనిచేసే సమయంలో రక్తదాతలతో రక్తదాన ఉద్యమంతో వున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రం వరుసగా ఏడు సంవత్సరాలు రాష్ట్ర స్థాయిలో రక్తదాతల సమీకరణలో ప్రథమ స్థానం సాధించడం పట్ల డిఎస్పీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, కె.హరినారపరెడ్డి, బి.ఎస్.ప్రసాద్, యూత్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ పి.వి.సాయితేజ, జూనియర్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ పి.సాయికుమార్, ఎమర్జన్సీ వింగ్ సభ్యులు న్యాయవాది బెజవాడ అభిసాగర్, డాకారపు పుష్యమిత్ర, రెడ్‌క్రాస్ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేతులను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరచాలి



**నెల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** చేతులు అపరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాపించే వివిధ రకాల వ్యాధులను తక్షణ చర్యలతో నివారించుకునేందుకు ముందస్తు చర్యగా చేతులను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరుచుకోవడమే సరైన మార్గమని డాక్టర్ వి.విద్య అన్నారు. కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం, నిప్పొ వెనుక, పొదలకూరు రోడ్డులోని శేషయ్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా అవగాహన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అలన్ రాయల్ దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ వుటుకూరు విద్య మాట్లాడుతూ చేతులను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరుచుకోవాలన్నారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం అనేది మన దేశంలో తరతరాల నుండి వస్తుందని, గ్రామాల్లో పొలం పని చేసే రైతులు, కూలీలు కూడా తమకు అందుబాటులో ఉండే మట్టితో, తాడుతో చేతులను శుభ్రపరుచుకొని భోజనం చేస్తారని, సబ్బులు లేని కాలంలో కూడా చోడు రాళ్లతో చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఆనవాయితీ అని, చేతులు, కాళ్లు పరిశుభ్రం చేసుకుని భోజనం చేయడం మన నాగరికత అని, శుభ కార్యాలకు వెళ్లిన కాళ్లు చేతులను పరిశుభ్రంగా కడుక్కొని వెళ్లడం భారతీయ సంప్రదాయమన్నారు. సమాజంలో వచ్చిన మౌలిక మార్పుల వల్ల సబ్బులు, లిక్విడ్లు లాంటి రకరకాల వస్తువులు రావడం జరిగిందని ఆమె అన్నారు. చేతుల పరిశుభ్రత వల్ల పక్క వారికి, మనకు, ఆరోగ్యానికి మంచిదన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని కోరారు. విద్యార్థులలో పరిశుభ్రతపై అవగాహన పెంచేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెట్నల్ సీఈఓ బి.శ్రీనివాసరావు, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్ భాషా, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కే.వెంకటేశ్వర్లు, పీహెచ్‌పీ జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో జనజీవనం అస్తవ్యస్తం



**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. రోజువారి కూలీలకు పనులు లేక అవస్థలకు గురయ్యారు. మండలంలోని పలు కాలనీల్లో రహదారులు వర్షపునీటితో మునిగి పాదచారులను సైతం ఇబ్బందులకు గురి చేసింది. స్థానిక ఇనమడుగు సెంటర్‌లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రాంతంలో గతంలో భారీ ఇసుక వాహనాలు ప్రయాణించడంతో ఆ ప్రాంతం అంతా గుంతలమయమైంది. గత రెండు రోజులుగా కురుస్తున్న ఈ వర్షాలకు ఆ గుంతల్లో నీరు చేరి వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. కనీసం గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మతులు చేసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరమ్మతులకు గురైన రోడ్లను సరిచేసేలా చూడాలని వారు కోరుతున్నారు.

## మద్యం షాపు వద్దని ఆందోళన



**ఉదయగిరి,అక్టోబర్ 15,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి లోని అన్నపూర్ణ కాలనీలో మద్యం షాపును ఏర్పాటు చేయవద్దని ఎక్సైజ్ సీఐ వేణు స్వామికి వేణు నర్సింగ్ హోమ్ డాక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ కాలనీవాసులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వీరారెడ్డి వెంగల్ రెడ్డి చంద్రశేఖర రెడ్డి తదితరులు పాల్గొని ప్రశాంతంగా ఉన్న అన్నపూర్ణ కాలనీలో మద్యం షాపును ఏర్పాటు చేయడం వలన ప్రజలు ప్రశాంతంగా ఉండలేరని తెలియజేశారు అంతేకాకుండా అన్న పూర్ణ కాలనీలో స్కూల్స్ ఉన్నందున విద్యార్థుల భవిష్యత్తు మీద కూడా ప్రభావం చూపుతుందని వారి చదువుకు ఆటంకం కలుగుతుందని ఎక్స సిఐ వేణు స్వామి దృష్టికి తీసుకెళ్లినట్లు వాళ్ళు తెలిపారు.మద్యంతో వ్యాపారం వలన ప్రజల యొక్క ప్రశాంతతను దూరం చేయొద్దని ఆయనకు విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు.

## కావలి అక్కమ్మబావిలో కూర శ్రీకాంత్ మృతదేహం



**కావలి, అక్టోబరు 15 ప్రభాతవార్త** కావలి పట్టణ పాతవూరు అక్కమ్మబావిలో వెంగాయ గారి పాళెంకు చెందిన కూర శ్రీకాంత్ (29) మృతదేహాన్ని మంగళ వారం స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందజేశారు. కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.డి.ఫిరోజ్, ఎస్ఐ సుమన్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది సంఘటన ప్రదేశానికి తరలివెళ్లారు. సిఐ ఫిరోజ్ మాట్లాడుతూ కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు వల్ల మృతి చెంది వుంటాడని తెలిపారు. అక్కమ్మబావి నీరు ఈ ప్రాంత ప్రజలు తాగునీటికి ఉపయోగించడంతో బావిలోని నీరు బయటకు తోడేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ ఈ చర్యలు చేపట్టారు.మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

## రైలు కింద పడి వృద్ధురాలు మృతి

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 15, ప్రభాతవార్త** ప్రమాదవశాత్తు రైలు కిందపడి గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన స్థానిక వెంకటేశ్వరపురం సమీపంలో రైల్వే ట్రాక్ వద్ద మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. మృతురాలు సుమారు 60 ఏళ్ల వయసు ఉంటుందని, నలుపు రంగుపై డిజైన్ గల చీర, పసుపు రంగు జాకీట్ ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే ఎస్ఐ జి. మాలకొండయ్య మృతదేహాన్ని మాతో నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## పూర్వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతికి రక్తదానం



**కావలి, అక్టోబరు 15 ప్రభాతవార్త** బహుముఖ ప్రజ్ఞాశాలి, రచయిత, మిసైల్‌మెన్, గొప్ప శాస్త్రవేత్త దేశానికి రాష్ట్రపతిగా సేవలందించిన మహనీయుడు, భారతరత్న గ్రహీత స్వర్గీయ డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ సభ్యులు, రక్తకేంద్రం సిబ్బంది మంగళవారం స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ యోగా కేంద్రం కన్వీనర్ కె.హరినారపరెడ్డి మాట్లాడుతూ పేపర్ బాయ్ నుంచి శాస్త్రవేత్త, రాష్ట్రపతి వరకు ఎదిగి పిల్లలకు అత్యంత ఇష్టమైన వ్యక్తిగా కలాం పేరు తెచ్చుకున్నారన్నారు. 'కలలు కనండి...వాటిని నిజం చేసుకోండి' అంటూ యువతకు ఆయన ఇచ్చిన సందేశం ఇప్పటికీ స్ఫూర్తినిస్తుందన్నారు. భారతరత్న కలాంకు పిల్లలు, విద్యార్థుల మీద వున్న ప్రేమను ఆ ప్రోత్సాహాన్ని గుర్తించి ప్రపంచ దేశాలు కలాం పుట్టిన రోజు అక్టోబరు 15న ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా నిర్వహిస్తున్నాయన్నారు. ఇది కలాంకే కాదు భారతదేశ ప్రతి పౌరుడుకి గర్వకారణమని కె.హరినారపరెడ్డి తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో రెడ్‌క్రాస్ సిబ్బంది వి.మధుసూదన్‌రెడ్డి, సి.హెచ్. వెంకటేశ్వర్లు, డి.వి.పద్మావతి (26వ సారి), ఇండ్ల అనిల్‌కుమార్, జూనియర్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ పసుపులేటి సాయికుమార్(20వ సారి)లు రక్తదానం చేశారు. ఇతర రక్తదాతలు ఆర్.మాధవ, జి.శ్రీకాంత్, జి.శేషు, యం.డి.వాసిమ్ అక్రమ్, వి.వంశీ, టి.ప్రమోద్‌లను కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, యూత్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ పి.వి.సాయితేజలు అభినందించారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో భోజన ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో తుఫాన్ నేపథ్యంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ముఖ్యంగా గడ్డంవారి కష్టాలు 1,2 వార్డులోని యానాది కాలనీ, పుట్ట ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు చేరాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆ ప్రాంతంలోని సుమారు 200 మందికి తన సొంత నిధులతో భోజన సదుపాయం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పుట్ట ఏరియా, యానాది సంఘం ప్రజలు వారు శాసనసభ్యులు నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమీషనర్ కే.అనూష, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, పులి నాగరాజు, వడ్డెల్ల రవిచంద్ర, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిపాలెం ఎస్టీ కాలనీ వాసులకు ఆహారం అందజేత



**లింగసముద్రం, అక్టోబర్ 15, ప్రభాతవార్త** రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మండలంలోని తిమ్మా రెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో ఎస్టీ కాలనీలో ఆహారం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వారికి భోజనం ఏర్పాట్లను చేయించారు. మంగళవారం స్తానిక అధికారుల చేత ఆహార పొట్లాలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎస్‌కే గౌస్, సర్వేయర్ శివ, టీడీపీ నాయకులు నీలం బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ వెంకయ్యస్వామి ఆరాధన



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** శ్రీశ్రీశ్రీ భగవాన్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆరాధన మహోత్సవాలు నెల్లూరు రూరల్ శ్రావిక నగర్‌లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆరాధన ఉత్సవాల్లో రెండవ రోజు మంగళవారం సుదర్శన హోమం, పూర్ణాహుతి, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షానికి ఇబ్బంది పడుతున్న ఎస్టీ కాలనీవాసులకు సహాయం



**అనంతసాగరం,అక్టోబర్15ప్రభాతవార్త:** కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పడమటి కంభంపాడులో తీవ్ర ఇబ్బందులుపడుతున్న ఎస్టీకాలనీ వాసులకు ఆ గ్రామ సర్పంచ్ కత్తి లావణ్య , విఆర్ఓ పెంచలయ్యలు మంగళవారం ప్రాధమిక పాఠశాలలో వసతి కల్పించి వారికి కావల్సిన సౌకర్యాలు, సదుపాయం ఏర్పాటు చేశారు. దాదాపు 50మందికి టిఫిన్, భోజనం మూడు పూటలా ఏర్పాటు చేసి వారికి ఎలాంటి అసౌకర్యం లేకుంఞ చర్యలు చేపట్టారు. వీరందిరిని విఆర్ఓ అశోక్ అన్నివేళలా అందుబాటులో ఉంటూ వాళ్ళ సమస్యలు తెలుసుకొని వైద్య సిబ్బందితో మాటాల్డఇ అవసరమైన వారికి మాత్రలు, బిపి, షుగర్ పరిక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించారు. ఈకార్యక్రమానికి టిడిపి నాయకులు కత్తి పెంచలయ్య, టిడిపి కార్యకర్తలు ఉదయగిరి సాంబయ్య, మల్షే, తిరుపాల్, కత్తిచిన్నయ్యలు సహకారమందించారు.

## ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాల్ని అధిరోహించిన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం



**కావలి రూరల్, అక్టోబరు 15 ప్రభాతవార్త** ఎంతో ఇష్టపడి, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన నిరాడంబరుడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్‌కలాం అని ప్రజా వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. భారతరత్న,మాజీ రాష్ట్రపతి డాక్టర్ఎ.పి.జె. అబ్దుల్‌కలాం 93వ జయంతి సందర్భంగా కావలి పట్టణంలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ నందు మంగళవారం వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షుడు షేక్ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు మాట్లాడారు. డాక్టర్ అవుల్ ఫకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం తమిళనాడులోని రామేశ్వరంలో 1931 సంవత్సరం అక్టోబరు 15వ తేది పడవ యజమాని జైనులబ్దీన్, ఆశీయమ్మ దంపతుల పేద కుటుంబంలో జన్మించారన్నారు. ఆయన వివాహం చేసుకోకుండా భారతదేశం కొరకు అహర్నిశలు శ్రమించారన్నారు. ఆయన భారతదేశంలోని అత్యుత్తమ పురస్కారాలను ఎన్నో అందుకున్నారన్నారు. కలలు కనండి కలలను సాకారం చేసుకోండి, చిరిగిన చొక్కా అయినా వేసుకోండి మంచి పుస్తకాన్ని కొనుక్కోండి అనే నినాదం విద్యార్థి లోకాన్ని ఎంతగానో ఆకర్షించిందని తెలిపారు.ఈ ప్రపంచం చెడ్డ వారి వల్ల చెడిపోలేదని చెడును ప్రశ్నించకుండా చేతులు కట్టుకుని వున్న వారి వల్ల చెడిపోతుందని తెలియజేశారన్నారు. అబ్దుల్ కలాం 2015 సంవత్సరం జులై 27వ తేది షిల్లాంగ్‌లో విద్యార్థులను ఇష్టపడతారో వారి మధ్యన వారితో ముచ్చటిస్తూ గుండెపోటుతో మృతి చెందారన్నారు. ఆయన నీతి నిజాయితీతో దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ యం.వి.ప్రసాదరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్‌బాబు, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ మధుసూదనరావు, సంయుక్త సేవా సంస్థ సురేంద్ర, లోక్ సత్తా మాలకొండారెడ్డి, టైంటు హెల్ప్ నందిపాటి రమేష్, మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్, విజయభారత్ ట్రస్ట్ వై.కిరణ్‌కుమార్, ఎ.శివ, వైద్యశాల పిఆర్వో అక్కిలిగుంట ఆనంద్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరువతో స్పందించిన అధికారులు
### - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మాచవరం ఎస్సీ కాలనీ వాసులు




**కందుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** కందుకూరు మండలం మాచవరం ఎస్సీ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా వర్షకాలంలో ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నామని, గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు అర్జీలు రూపంలో విన్నవించుకున్న పట్టించుకోలేదని ఎస్సీ కాలనీ వాసులు తెలిపారు. స్థానిక నాయకుల ద్వారా ఎస్సీ కాలనీలోని ప్రజల ఇళ్ళల్లోకి నీరు చేరుకున్న విషయం తెలుసుకున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెంటనే పంచాయతీ అధికారులకు వర్షపు నీరు బయటకు పోయే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ అధికారులు జేసీబీ ద్వారా ప్రత్యేక కాలువతీసి నీరుబయటకు పోయే విధంగా చర్యలుతీసుకున్నారు. మాచవరం ఎస్సీకాలనీ వాసులు ఇంటూరినాగేశ్వరరావుకి ధన్య వాదాలు తెలిపారు.

## టీడీపీ కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుక



**కందుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** భారతరత్నం, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను కందుకూరు నియోజకవర్గ తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ముస్లీం మైనార్టీ అధ్యక్షులు షేక్ సలాం, షేక్ ఖలీల్, షేక్ గౌస్ భాషా, షేక్ నజీర్, షేక్ మాభాష, రెహమాన్, రూబి, మున్నా, ఆరీఫ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చేతుల శుభ్రతతో ఆరోగ్యం



**నెల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** ఏదైనా ఆహారం తీసుకునే ముందుకు ప్రతి ఒక్కరూ చేతులను పరిశుభ్రంగా కడుక్కుని భుజిస్తే ఆరోగ్యవంతంగా ఉండవచ్చని నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చింతారెడ్డిపాలెంలో ఉన్న నారాయణ హాస్పిటల్లో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది ప్రార్థన గీత, నృత్య ప్రదర్శన అనంతరం హరిప్రసాద్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డేని అంతర్జాతీయంగా అక్టోబర్ 15వ తేదీన జరుపుకుంటారని, 2009వ సంవత్సరం నుంచి ఈ గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డేని జరుపుకుంటున్నారన్నారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా విరేచనాలు, డయేరియా వంటి జబ్బుల భారిన పడకుండా 60 శాతం వరకు కాపాడుకోవచ్చని, అలాగే ఇన్ఫెక్షన్ భారిన పడకుండా స్కూల్ పిల్లల్లో 70శాతం వరకు నివారించవచ్చని, జలుబు, శ్వాసకోస సమస్యల నుంచి 20 శాతం వరకు ఈ హ్యాండ్ వాషింగ్ పక్రియ ద్వారా తగ్గించుకోవచ్చని తెలిపారు. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం అనే సాధారణమైన పక్రియ ద్వారా చాలా వరకు ఇన్ఫెక్షన్లను తగ్గించుకోవచ్చని తెలిపారు. అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ మా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ప్రాముఖ్యత గురించి వివరించారు. వైద్య రంగంలో సేవలందిస్తున్న వారు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యమన్నారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు శానిటైజర్ కంటే సబ్బుతో శుభ్రపరుచుకోవడం శ్రేయస్కరమని తెలిపారు.డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్ కాంత్, అసిస్టెంట్ మెడికల్ సూప రింటెండెంట్ డాక్టర్ సతీష్, చీఫ్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య, ఆపరేషన్స్ హెడ్ రామారావు, ఏజీఎం శేఖర్‌రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీవాణి, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ కే.కాంత, కే.మాధవీలత,అసిస్టెంట్‌నర్సింగ్ సూపరింటెండెంట్ దివ్య, ఎంఎస్ లోకేశ్వరి, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామాన్ని అభివృద్ధిపదంలోకి తీసుకెళత: ఎమ్మెల్యే కాకర్ల





**వరికుంటపాడు, అక్టోబర్15, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలోవున్న ప్రతి గ్రామాన్ని అన్ని విధాలుగ అభివృద్ధి చేస్తానని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ అన్నారు.మంగళవారం మండలంలోని నార్తికొండాయపాళెం,కనియంపాడు,గ్రామాలలో మండలపార్టీ కన్వీనర్‌చంద్ర మధుసూదన్‌రావు, ప్రధానకార్య దర్శి పోలుబోయిన శ్రీకాంత్‌యాదవ్,తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జె లక్ష్మీనా రాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగ ఎమ్మెల్యే కాకర్ల పాల్గొని సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ధర్మవరం గ్రామానికి 4,20లక్షలు,నార్త్ కొండాయపాళానికి 4.20లక్షలతో సిమెంటురోడ్ల నిర్మాణానికి శ్రీకారంచుట్టారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతుకూ టమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే గ్రామీణప్రాంతాలను అభివృద్ధి పదంలో తీసుకెళ్ళేందుకు ఉపాదిహామీ పదకంద్వార సిఎం చంద్రబాబు నాయు డు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆద్వర్యంలో పంచాయతి వ్యవస్థను బలోపేతం చేశారన్నారు.అనంతరం కొండాయపాళెం ఎస్‌సి కాలనీలో నూతనంగ ఏర్పాటుచేసిన ఉచిత వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రాంరంభించారు.ఈసందర్భంగ ఎంఎల్‌ఎకు నాయకులు కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తు వానను సైతం లెక్కచేయకుండ ఘనస్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో జట్‌పిటిసి రావెళ్ళ నాగేంద్ర,వైస్ ఎంపిపి దేవనబోయినమధు,మాజీ కన్వీనర్ చంద్ర వెంకయ్య,ఎపిడి గాయత్రీదేవి,ఎంపిడిఒ వేణుగోపాల్‌రావు,తహసిల్దార్ హేమంత్‌కుమార్,నేతలు పోకా మహేష్ కొనిగిపోగు వెంగయ్య,నూనె ప్రసాద్, ఆరెకొండ వెంకటరత్నం తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి కమిటీ ఎన్నిక
### - అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్యే దివి శివరాం



**కందుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి కమిటీ సమావేశం మంగళవారం హోటల్ ఆదిత్యలో మాజీ ఎమ్మెల్యే దివి శివరాం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పూర్తి స్థాయి కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ దివి శివరాం, ఉపాధ్యక్షులుగా షేక్‌రఫీ,పాలేటి కోటేశ్వరరావు(పికే), కార్యదర్శిగా నేతి మహేశ్వ రరావు, సహాయ కార్యదర్శులుగా బొక్కా వెంకటేశ్వర్లు(బీవీ),బి.సురేష్‌బాబు, కోశాధికారిగా కాకుమాని మాధవరావు, కమిటీ సభ్యులుగా జానరాజేంద్రబాబు,పులిచెర్ల వెంకట సుబ్బారెడ్డి, ఒకలవెంకటేశ్వర్లు,అధికార ప్రతినిధులుగా రావులకొలు వెంకటేశ్వర్లు(ఆర్‌వి), ముప్పవరపు కిషోర్, శాశ్వత ఆహ్వానితులుగా పోకూరి మాలకొండయ్య, చింతరబోయిన నరేష్, షేక్ హుస్సేన్, రేణుమల అయ్యన్న, పొడపాటి శ్రీనివాసరావు, చేతిరాళ్లగోపాల్,సభ్యులు ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. కందుకూరు అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలను సభ్యులు చర్చించారు.

## తుఫాన్‌ను ఎదుర్కొంటాం...ప్రజలను ఆదుకుంటాం !



**కావలి, అక్టోబరు 15 ప్రభాతవార్త** తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్దంగా వుందని ప్రజల్ని ఆదుకుం టామని కావలి ఆర్డీవో వంశీకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తహశీల్దార్లు, ఎంపిడివోలు, విఆర్వోలు, అన్ని శాఖల అధికారులు తుఫాన్‌ను ఎదుర్కొని ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సంసిద్దంగా వున్నారన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈ మూడు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు. కావలి నియోజకవర్గంలోని మండలాలలో తుఫాన్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. తుఫాన్ గాలులు వీస్తాయని అందువల్ల ప్రజలందరూ తాగునీటిని సిద్దం చేసుకోవాలన్నారు. గాలుల వల్ల కరెంటు పోయే ప్రమాదం వుందన్నారు. అంతేకాకుండా పట్టణంలో ప్లెక్సీలన్ని తొలగించడం జరుగుతుందన్నారు. గాలులకు కిందపడకుండా ఎవరికి ప్రమాదం వుండకూడదన్న భావనతో మున్సిపల్ అధికారులు ప్లెక్సీలు తొలగిస్తున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడినా వెంటనే కంట్రోల్ రూమ్‌లకు సమాచారం అందజేస్తే అధికార యంత్రాంగాలు తక్షణం స్పందించి చర్యలు చేపట్టడం జరుగుతుందని కావలి ఆర్డీవో వంశీకృష్ణ తెలిపారు. కావలి తీర ప్రాంతాలను సందర్శించడం జరిగిందని అక్కడ ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. మూడు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు.

## వెన్నెముకపై అవగాహన తప్పనిసరి

**నెల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** వెన్నెముక, మెడ నొప్పులకు సంబంధించిన వెన్నెమక సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని మెడికవర్ స్పెషాలిటీ ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ గంగపట్నం దినేష్ పేర్కొన్నారు. ప్రపంచ వెన్నెముక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ దినేష్ మాట్లాడుతూ జిల్లాలో 15శాతం మంది ప్రజలు వెన్నెముక సమస్యలతో బాధపడుతున్నారన్నారు. స్కూల్ పిల్లల నుంచి పెద్దల వరకు వెన్నెముక సమస్యలు పెరగడానికి ప్రధాన కారణం వారు ఎక్కువ సేపు కూర్చున పొజిషన్లో లోపముండటం ఒక కారణమన్నారు. తగినంత వ్యాయామం లేకపోవడం, సరైన నిద్ర లేకపోవడం పౌష్టికాహారం తీసుకోకపోవడం ఇతర కారణాలన్నారు. దూమపానం, స్టిరాయిడ్స్ వినియోగించడం వల్ల ఎముకలకు హానికరమన్నారు. ఎక్కువ సేపు మొబైల్ ఫోన్లను చూడడం, కణితులు, ఇన్ఫెక్షన్లు కూడా వెన్నెముక సమస్యలకు కారణమవుతాయన్నారు. ఈ పరిస్థితిని పరిశీలించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం అక్టోబర్ 16 ప్రపంచ వెన్నెముక దినోత్సవాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తోందన్నారు. అందువల్ల ప్రజలు మంచి అలవాట్లు పాటించడం, తగిన వ్యాయామం చేయడం ద్వారా వెన్నెముక సమస్యలను అరికట్టవచ్చన్నారు.

## మండలంలో చలిగాలులు,జోరువాన



**బుచ్చి అక్టోబర్ 15 ప్రభాతవార్త** మండలంలో తుఫాన్ ప్రభావంతో చలి గాలు వీస్తు న్నాయి. పట్టణంలోని వీధులన్ని జలమైమ య్యాయి. చలిగాలులకు చెట్లు పెద్దఎ త్తున ఉగిసలాడాయి. మేఘామృతమైన ఆకాశం నల్లని మ బ్బులతో వాతావరణం భయానకరంగా ఉన్నింది.

## కాలువను పరిశీలించిన తహసీల్దార్



**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని రైల్వే యార్డ్ ప్రాంతంలో కాలువ పూర్తిగా మట్టితో నిండిపోవడంతో వర్షపునీరు రోడ్లపై ప్రవహించే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పడుగుపాడు పంచాయతీ కార్యదర్శి హరత్‌బాబు ఈ విషయాన్ని తహసీల్దార్ నిర్మలానంద బాబా దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం పడుగుపాడు యార్డ్ ప్రాంతానికి వెళ్లి ఆ కాలువను పరిశీలించారు. ఈ కాలువ రైల్వే యార్డ్ ప్రాంతంలో ఉండడంతో దీని పూడిక తీయాలంటే వారి అనుమతి తప్పక తీసుకోవాల్సి ఉంది. దీంతో రైల్వే శాఖకు ఒక లెటర్ రాయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి శ్రీరాములు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## డ్వామా కార్యాలయంలో గృహ నిర్మాణాలపై సమీక్ష



**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** కోవూరులోని ఉపాధి హామీ పథకం కార్యాలయంలో మంగళవారం గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, డ్వామా ఏపీవో సుబ్బారావుతో గృహ నిర్మాణాలకు సంబంధించిన 90 రోజుల పని దినాలకు గానూ రావల్సిన వేతనాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖకు సంబంధించి మరుగుదొడ్డి నిర్మాణం చేసుకున్నా లబ్ధిదారులకు 90 రోజుల పని దినాలకు గానూ నిధులు చెల్లించాల్సి ఉంది. దీనికి సంబంధించి డ్వామా కార్యాలయంలో పూర్తిగా ఏపీవోతో చర్చించి వాటి ఎంబుక్‌లను రికార్డు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డ్వామా ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రామిన్న కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

## తుఫాన్ ప్రభావంతో లోతట్టు ప్రాంతాల్ని పరిశీలించిన టు టౌన్ సిఐ



**కావలి, అక్టోబరు 15 ప్రభాతవార్త** తుఫాన్ ప్రభావంతో కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్ని కావలి టుటౌన్ సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు సిబ్బందితో మంగళవారం పరిశీలించారు. పెంకుల ఫ్యాక్టరీ, చెరువు కట్ట సంఘం, శివరామసుబ్బయ్య కాలనీ, సుచేతనగర్ ప్రాంతాల్ని ఆయన సందర్శించి ప్రజలతో మాట్లాడారు. తుఫాన్ ప్రభావం వల్ల కలిగే ఇబ్బం దులు గురించి వారికి అవగాహన కల్పించారు. అప్రమత్తంగా వుండాలని తుఫాన్ వల్ల ఏ ఇబ్బందులు వచ్చినా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## వంగల్లు కాజ్‌వేను పరిశీలించిన ఆత్మకూరు డిఎస్‌పి



**సంగం అక్టోబర్ 15 ప్రభాతవార్త** భారీవర్షాల నేపద్యంలో మండలంలోని చెర్లోవంగల్లు గ్రామంలోని కలుజును ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ పరిశీలించారు.కలుజు వద్ద వర్షం నీరు పెరిగినప్పుడు ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కలుజు వద్ద ప్లెక్స్‌ను ఏర్పాటు చేశారు.వాగులు చెరువుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్‌పి సూచించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సిఐ వేమారెడ్డి,ఎస్‌ఐ రాజేష్ సిబ్బంది ఉన్నారు.

## వివిధ ప్రాంతాల్ని పరిశీలించిన కావలి ఆర్డీవో వంశీకృష్ణ



**కావలి, అక్టోబరు 15 ప్రభాతవార్త** తుఫాన్ ప్రభావంతో ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు కావలి ఆర్డీవో వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌లు సిబ్బందితో మం గళవారం కావలి ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల్ని పరిశీలించా రు. శివరామసుబ్బయ్య గిరిజన కాలనీ,తదితర లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలతో తుఫాన్‌పై అవగాహన కల్పించా రు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు వెళ్లేందుకు సిద్దంగా వుండాలని వారికి తెలిపారు. తగిన సూచనలు అందజేశారు. భయపడాల్సిన పనిలేదని అధికార యంత్రాంగం ఆదుకునేందుకు సిద్దంగా వుందని వారికి భరోస ఇచ్చారు.

## పెట్రోల్‌లో.. వర్షపునీరు కల్తీ
### - ఆగిన మూడు కార్లు, నాలుగు బైక్‌లు





**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** అకాల వర్షం కారణంగా పెట్రోల్ బంక్‌లో వర్షపునీరు చేరడంతో ఆ బంక్‌లో పెట్రోల్ పట్టించుకున్న వాహనదారులు వర్షపునీరుతో కలిసిన ఆయిల్ పట్టడంతో ఈ వాహనాలు కొంతదూరం వెళ్లి మరమ్మతులకు గురయ్యాయి. దీంతో వాహనదారులు పెట్రోల్ బంక్ సిబ్బందితో వాదోపవాదాలు వేసుకున్నారు. ఈ పరిస్థితి కోవూరు మండలం రామన్నపాలెం గేట్ సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న జియో పెట్రోల్ బంక్‌లో నెలకొంది. కేవలం మీ పెట్రోల్ బంక్‌లో ఆయిల్ పట్టించుకున్నందున అందులో నీరుకలిసి తమ వాహనాలు మరమ్మతులకు గురయ్యాయని పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, తహసీల్దార్ నిర్మలానంద బాబాలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వాహనదారులు అధికారులకు తమ మొర వినిపించుకున్నారు. ఈ పెట్రోల్ బంక్‌లో వర్షపునీరు చేరడంతో ఆయిల్ పట్టించుకున్న తమకు ఆయిల్‌తో పాటు నీరు కూడా వచ్చి చేరిందని, దీంతో కొంతదూరం తర్వాత తమ వాహనాలు మరమ్మతులకు గురై ఆగిపోయాయయన్నారు. ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని అధికారులతో వారు మొరపెట్టుకున్నారు. దీంతో అధికారులు పెట్రోల్ బంక్ నిర్వాహకులతో మాట్లాడి సంబంధిత వాహనాల మెకానిక్‌లను పిలిపించి వాటిని పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవ ర్గంలోని దేవరపాలెంలో అభివృద్ధి పనులకు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నియోజకవర్గం పరిధిలోని దేవరపాలెం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరపాలెం గ్రామంలో 10 లక్షల రూపాయిల నిధులతో డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వారం రోజుల పాటు ఈ పల్లె పండుగ కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 గ్రామాల్లో 2 కోట్ల రూపాయిల నిధులతో రోడ్లు, డ్రైయిన్లు, మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయటమే మా జెండా అజెండా అన్నారు. ఎంపిడివో శైలేంద్ర బాబు, టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎంపిపి బూడిద విజయ్ కుమార్ యాదవ్, శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేమిరెడ్డి,సురేంద్ర రెడ్డి, పద్మాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, ముత్యం శెట్టి శీనయ్య, తాటిపర్తి బాబు, ఏడుకొండలు, వెంకటేష్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి



**కోవూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త** గ్రామంలో పారిశుద్యం విషయంలో కార్మికులు చేస్తున్న సేవలు ఎనలేనివని ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు తెలిపారు. కోవూరులోని పంచాయితీ కార్యాలయంలో మంగళవారం సాయింత్రం 40 మంది పారిశుద్యకార్మికులకు రైన్‌కోట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా కరోనా సమయంలో వారు చేసిన సేవలు నిరుపమానమని అన్నారు. అటువంటి వారికి ఈవర్షాకాలం సమయంలో రైన్ కోటు అందించేలా గ్రామ సర్పంచ్ విజయా చొరవ తీసుకోవడం అభినందనీయమని అన్నారు. గ్రామ సర్పంచ్ విజయా మాట్లాడుతు ప్రజలకు పారిశుద్యం విషయంలో సేవలు చేస్తున్న పారిశుద్యకార్మికులు అభినందనీయులని అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు,తదిరతులున్నారు.

## లోతట్టుప్రాంతాలను అప్రమత్తం చేసిన కోవూరు ఎస్ఐ



**కోవూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త** భారీ వర్షాల నేపద్యంలో జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి సూచనలతో కోవూరు ఎస్‌ఐ రంగనాద్‌గౌడ్ మంగళవారం సాయింత్రం పెన్నా నది పరివాహాప్రాం తమైన పొతిరెడ్డిపాళెం పంచాయితీకి సంబందించి చంద్రశేఖరపురం గిరిజకాలనీ వాసులతో ప్రత్యేకంగా చర్చించారు. వీరిందరికి పునరావస కేంద్రంఏర్పాటు చేయడం జరిగిం దని అధికారులకు సహకరించి పునరావసకేంద్రాలకు రావాలని ఆయన కోరారు. పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## సంగం మేశ్వరుని సన్నిధిలో హుండి లెక్కింపు



**సంగం అక్టోబర్ 15 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని సంగమేశ్వర స్వామి ఆలయంలో హుండి లెక్కింపు నిర్వహించారు.ఈఓ చైతన్య ఆద్వర్యంలో ఈ హుండి లెక్కింపు జరిగింది. ఆరు నెలలు పాటు భక్తులు సమర్పించిన కానుకలు లక్షా 37 వేల 734 రూపాయాలుగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.